GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
# టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్




సంపుటి : 7 | సంచిక : 324 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | సోమవారం 02-06-2025 | పేజీలు : 3

# నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్ లో భాగంగా జూన్ 2 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు. పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల కు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగించనుంది. అలాగే జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరుగుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర




ప్రభుత్వం రాజీవ్? యువ వికాసం పథకాన్ని తీసుకురాగా.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి, యువకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సీడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. దీని కోసం రూ.6వేల 2వందల 50 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించింది. రూ.50 వేల వరకు వంద శాతం, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు.

# యథేచ్ఛగా నకిలీ విత్తనాల అమ్మకం

- ఏటా నష్టపోతున్న పత్తి రైతులు
- దళారులతో అధికారుల కుమ్మక్కు?





**టీ మీడియా, జూన్ 1,కర్నూలు ప్రతినిధి :** కరువు నేలపై నకిలీ విత్తనాలు పత్తి రైతుల మెడపై కత్తిలా మారుతున్నాయి. ఖరీఫ్ సాగు ప్రారంభానికి ఇంకా సమయం ఉన్నా ఇప్పటికే మార్కెట్లో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. గతేడాది యుఎస్, కావేరి, 609, ఆధ్యా, బౌన్సర్, గాయత్రి గోల్డ్, వేద, జాదూ, నందిని, శక్తి ప్లస్ తదితర రకాల పేరుతో వీటిని విక్రయించారు. ఈ ఏడాది వాటితోపాటు తెలంగాణలోని గద్వాల్, శాంతినగర్ నుంచి లూజు విత్తనాలు సంచుల్లో తీసుకొచ్చి నేరుగా గ్రామాల్లో రైతులకు విక్రయిస్తున్నారు. ఉమ్మడి కర్నూలు కేంద్రంగా రాష్ట్రంలో ఇతర జిల్లాలకు కూడా నకిలీ విత్తనాలు సరఫరా అవుతున్నాయి. విక్రయాలు సాగించే దళారులతో వ్యవసాయ శాఖలోని కొందరు కీలక అధికారులు కుమ్మక్కైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పత్తి సాధారణ సాగు ఆరు లక్షల ఎకరాలు. గతేడాది 6.25 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈ ఏడాది సాగు లక్ష్యం రూ.6.50 లక్షల ఎకరాలు. నకిలీ విత్తనాల విక్రయాన్ని అరికట్టడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోంది. నకిలీ విత్తనాల విక్రేతలకు కొందరి రాజకీయ నాయకుల అండదండలు ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎమ్మిగనూరు, ఆదోని, కోడుమూరు, పత్తికొండ, తుగ్గలి, గూడూరు, సి.బెళగల్, మంత్రాలయం ప్రాంతాల్లో యథేచ్ఛగా నకిలీ పత్తి విత్తనాలను ఏటా విక్రయిస్తున్నారు. వీటిని కొనుగోలు చేసి దిగుబడి రాక పత్తి రైతులు నష్టపోతున్నారు. ఎలాంటి అనుమతులూ లేకున్నా నకిలీ విత్తనాలను పట్టణాల్లో వివిధ పేర్లతో ప్యాకెట్లలోనూ, గ్రామాల్లో లూజుగానూ విక్రయిస్తు న్నారు. ధర తక్కువంటూ, అధిక దిగుబడి వస్తుందంటూ నమ్మబలుకుతూ రైతులకు అంటగడు తున్నారు. మార్కెట్లో 400 గ్రాముల పత్తి విత్తనాల ప్యాకెట్ ధర రూ.800 నుంచి రూ.వెయ్యి ఉంటే, నకిలీ విత్తనాలను కిలో రూ.700 నుంచి రూ.900కు విక్రయిస్తున్నారు. అప్పుపై కూడా ఇచ్చి ప్రాంసరీ నోటు రాయించుకుంటున్నారు. దిగుబడి సరిగ్గా రాకపోతే డబ్బు వెనక్కి ఇస్తామని నమ్మబలుకుతున్నారు. కొన్న విత్తనాలకు రశీదులు ఇవ్వడం లేదు. నకిలీ విత్తనాల వల్ల మోసపోయామని తెలుసుకున్న రైతులు విక్రయదారులను ప్రశ్నిస్తే భూమి సరిగ్గా లేదనో, నీరు సరిగ్గా అందలేదనో సాకులు చెబుతుండడం, పంట నష్టపోయినప్పటికీ రైతుల నుంచి విత్తనం డబ్బులు ముక్కు పిండి వసూలు చేయడం ఏటా పరిపాటిగా మారింది. జిల్లాలో కొన్నేళ్లుగా ఇదే తంతు సాగుతున్నా అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. 2021 ఖరీఫ్‌లో కావేరీ జాదు విత్తనాల వల్ల 18 మండలాలకు చెందిన 1,899 మంది రైతులు నష్టపోయారు. 2022లో దాదాపు 1,500 మంది రైతులకు నష్టం వాటిల్లింది. 2023, 2024లోనూ నష్టపోయిన వారు అంతే సంఖ్యలో ఉంటారని అంచనా. వీరికి కంపెనీల నుంచి ఎటువంటి నష్టపరిహారమూ అందలేదు




# ఈశాన్య రాష్ట్రాల్లో వరద బీభత్సం
## 67 ఏళ్ల రికార్డ్ బ్రేక్, 30మంది మృతి

**టి మీడియా, జూన్1,ఢిల్లీ బ్యూరో :** ఈశాన్య రాష్ట్రాల్లో వరదలు బీభత్సం సృష్టించాయి. 2రోజుల వ్యవధిలో కురిసిన భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడి 30మంది మృతి చెందారు. గువాహాటిలో 67ఏళ్ల తర్వాత రికార్డు స్థాయిలో ఒక్కరోజే 11 సెంటీ మీటర్లకుపైగా వర్షపాతం నమోదైంది. 15జిల్లాలపై వర్షప్రభావం ఉండగా సుమారు 78వేలమంది ప్రభావితులయ్యారు. అసోం, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, మణిపుర్, మిజోరం రాష్ట్రాల్లో ఆకస్మిక వర్షాలతో జనజీవనం స్తంభించింది. అరుణాచల్ ప్రదేశ్ ఈస్ట్ కమెంగ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి కారు అదుపుతప్పి పక్కన ఉన్న 150మీటర్ల లోయలో పడింది. ఈ ప్రమాదంలో రెండు కుటుంబాలకు చెందిన ఏడుగురు మరణించారు. లోయర్ సుబన్ సిరి జిల్లాలో కొండచరియలు విరిగిపడి పొలంలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు చనిపోయారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. రహదారులపై భారీగా వరదనీరు చేరటం వల్ల వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని అధికారులు సూచించారు.

**15జిల్లాలపై వరద ప్రభావం**

అసోంలోని 15 జిల్లాలపై వరద ప్రభావం తీవ్రంగా ఉంది. 6 జిల్లాల్లో ఏకధాటిగా కురిసిన భారీవర్షాలకు వరదలు సంభవించాయి. పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. కామ్‌రూప్ మెట్రోపాలిటన్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి ముగ్గురు మహిళలుసహా ఐదుగురు చనిపోయారు. గువాహటితోపాటు పలుపట్టణాల్లో రహదారులు చెరువుల్లా మారాయి. జనజీవనం స్తంభించింది. కరెంటు సరఫరా నిలిచిపోయింది. పలు ప్రాంతాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీచేసింది. 15 జిల్లాల్లోని సుమారు 78వేలమందిపై భారీ వర్షాల ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మణిపుర్‌లో ఏకధాటిగా కురిసిన వర్షాలకు సుమారు 883 ఇళ్లు దెబ్బతిన్నాయి. వేలాదిమంది ఇబ్బందిపడ్డారు. ఇంఫాల్ తూర్పు జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. మిజోరం, మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్‌లో కూడా భారీ వర్షాల కారణంగా పలువురు మరణించారు. వరద ప్రభావిత రాష్ట్రాల్లో సైన్యం, ఎన్?డీఆర్ఎఫ్ బృందాలు సహాయకచర్యలు చేపట్టాయి.



# దేశంలోనే అతి పెద్ద సొరంగ మార్గం
## తవ్వకాల్లో సందిగ్ధం



**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో :** దేశంలో అతి పెద్ద సొరంగ మార్గపు ప్రాజెక్టుగా గుర్తింపు పొందిన శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్?ఎల్?బీసీ) పథకం నిర్మాణ పనులు ఒక అడుగు ముందుకు పడితే మరో 2 అడుగులు వెనక్కి అన్నట్లుగా సాగుతోంది. తాజాగా రూ.కోట్లు వెచ్చించి అమెరికా నుంచి ఎస్?ఎల్?బీసీ సొరంగ మార్గం తవ్వకాలకు తెప్పించిన టన్నెల్ బోరింగ్ మిషన్‌తో పని చేయడం శ్రేయస్కరం కాదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ సూచించినట్లు తెలుస్తోంది. దీంతో టీబీఎం పరిస్థితి ఇక తెల్లగుర్రమేనా అనే సందేహం వ్యక్తం అవుతుంది.

**ఆలస్యంగా సాగుతున్నాయి**

ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక పట్టాలు ఎక్కించేందుకు నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంటలోని ఇన్‌లెట్ వైపు నుంచి పనులు మొదలుపెట్టింది. ఇవి ప్రారంభమైన 4 రోజులకే ఫిబ్రవరి 22న సొరంగం పైకప్పు కూలి ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ సమయంలో ఎనిమిది మంది జాడ నేటికీ బయటికి రాలేదు. ఈ క్రమంలో సమయం వృథా చేయకుండా మన్నెవారిపల్లిలోని ఎస్?ఎల్?బీసీ ఔట్‌లెట్ ఏప్రిల్ 18న టీబీఎం బేరింగ్ ఇక్కడికి చేరుకోవడంతో మరికొన్ని విడి భాగాలను కెనడా నుంచి తెప్పించాల్సి ఉంది. ఈ టైంలోనే రాష్ట్ర ప్రభుత్వం జియో సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు. శనివారం ఎస్?ఎల్?బీసీ ఔట్‌లెట్ వద్దకు

మిగతా 3లో..

# వామ్మో జూన్



- పాఠశాలల ఫీజుల భయం
- రైతులకు పెట్టుబడుల బెంగ
- ప్రభుత్వ సాయంపై ఆశలు




**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో :** పేద, సామాన్య, మధ్య తరగతి కుటుంబ సభ్యులకు జూన్ నెల భయం పట్టుకుంది. భారాల మాసంగా పిలవబడే ఈ నెలలో ఏదో రూపంలో జనంపై భారాలు పడుతూనే ఉంటాయి. విద్యార్థుల తల్లిదండ్రులకు జూన్ ఫీవర్ మరింత ఎక్కువగానే ఉంటుంది. భరించలేని ఫీజుల భారాలు, పుస్తకాలు, యూనిఫాం ఖర్చులన్నీ ఒకే సారి వస్తాయి. నోట్ల కట్టలతో పిల్లలను పాఠశాలలకు పంపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇక ఖరీఫ్ సీజన్ కూడా ఈ నెల నుంచే ప్రారంభం అవుతుంది. తొలకరి వర్షాలు పడడంతో రైతులు ఖరీఫ్ సేద్యాన్ని ప్రారంభిస్తారు. పంటల సాగు నిమిత్తం పెట్టుబడుల కోసం రైతుల వెతుకులాట ప్రారంభం అవుతుంది. ఓ వైపు విద్యా సంవత్సరం.. మరో వైపు ఖరీఫ్ సీజన్ ఒకే సారి ప్రారంభం కావడంతో అన్ని కుటుంబాలపై ఏదో ఒక రూపంలో జూన్ భారం పడుతుంది.

**స్కూల్ ఫీజుల భయం..!**


వేసవి సెలవులు ముగింపు దశకు వచ్చేశాయి. మరో 10 రోజుల్లో పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయి. ఇప్పటికే ప్రయివేటు పాఠశాలలు తెరిచారు. నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లను చేసేస్తున్నారు. పుస్తకాలు వచ్చాని, వెంటనే తీసుకోవాలంటూ తల్లిదండ్రులకు ఫోన్లమీద ఫోన్లు చేస్తున్నారు. ముందస్తు ఫీజులు, పుస్తకాలు కొనుగోలు చేయాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. కొత్త ఏడాది పిల్లల్ని పాఠశాలలకు పంపాలంటే ఇద్దరు విద్యార్థులు ఉన్న కుటుంబంలో ప్రయివేటు పాఠశాల అయితే రూ.40వేలు, కార్పొరేట్ పాఠశాల అయతే రూ.లక్షకు పైగా ఖర్చు చేయాల్సి ఉంది. ఫీజుల మోతతో తల్లిదండ్రులపై మోయలేని భారం పడుతోంది. 500 వరకు కార్పొరేట్ పాఠశాలలు ఉన్నాయి .విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ నోట్ల కట్టలతోనే పాఠశాలలకు వెళ్లాలి. నర్సరీ స్థాయి నుంచే ఫీజుల రూపంలో రూ.25 నుంచి రూ.50వేల వరకు ప్రయివేటు, కార్పొరేట్ పాఠశాలలు వసూలు చేస్తున్నాయి. విద్యార్థి తరగతి పెరిగే కొద్దీ ఫీజుల భారం కూడా పెరుగుతూ పోతోంది. హాస్టల్ ఫీజులు, పుస్తకాలు, యూనిఫామ్స్ ఇలా అన్నింటికీ లక్షల్లోనే ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఇంట్లో ఇద్దరు పిల్లల ఉంటే ప్రస్తుతం కొంత ఫీజు కట్టి, పుస్తకాలు, యూనిఫాం తీసుకోవాలంటే రూ.70వేల నుంచి రూ.లక్ష వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక ఇంటర్, ఇంజినీరింగ్ చదివే విద్యార్థులకు అయితే వారు చదివే కళాశాలలను బట్టి ఒక్కొక్కరికి హాస్టల్, ఫీజులకు రూ.3 లక్షల వరకు ఖర్చు వస్తోంది. టెక్నో, సిబ్యాచ్, నీట్, ఎంసెట్, జెఇఇ, జెఇఇ అడ్వాన్స్‌డ్ తదితర వాటికి మరింత అదనంగా ఫీజులు చెల్లించాల్సి ఉంటుంది. డబ్బున్న వారికి ఇది పెద్ద సమస్య కాకున్నా సామాన్యులు, చిరుద్యో గులకు పెనుభారంగానే ఉంటోంది. ఫీజుల నియంత్రణ అంటూ ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటిమూటలుగానే మిగులుతున్నాయి.

**నోట్ల కట్టలతో విద్యాలయాలకు..!**

ఒకప్పుడు విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో విద్యాలయా నికి వెళ్లే వారు. కార్పొరేట్ విద్యా వ్యాపారం రాకతో తల్లిదండ్రులు నోట్ల కట్టలతో అక్కడికి వెళ్లాల్సిన పరిస్థితులు దాపురించాయి. గడిచిన పదేళ్ల కాలంలో వందలు వేలుగా, వేలు లక్షల్లాగా ఫీజులు పెరిగాయి. కార్పొరేట్ పాఠశాల అంటే చాలు లక్షల్లోనే ఫీజుల మాట విన్పిస్తోంది. అది కూడా ఎల్‌కెజి, యుకేజీ స్థాయికే ఈ స్థాయిలో డబ్బులను తల్లిదండ్రులతో లాగేస్తున్నారు. తమ పిల్లలు తమలా కాకుండా.. మంచిగా జీవితంలో స్థిర పడాలన్న ఉద్ధేశంతో తల్లిదండ్రులు వారి కష్టాన్ని మొత్తం ఫీజుల రూపంలో ప్రయివేటు, కార్పొరేట్‌కు దారబోస్తున్నారు.

**అన్నదాతకు పెట్టుబడుల బెంగ**

వ్యవసాయానికి సంబంధించి జూన్ నెల రైతులను కలవర పెడుతుంది. ఖరీఫ్ సీజన్ ఈ సమయంలోనే ప్రాంభం అవుతుంది. తొలకరి చినుకుల రాకతో పొలం పనులు ప్రారంభం అవుతాయి. ఇప్పటికేముందస్తు వర్షాలతో రైతులు వేసవి దుక్కుల పనుల్లో నిమగం అయ్యారు. సబ్సిడీ వేరుశన విత్తనకాయలకు సంబంధించి రిజస్ట్రేషన్ పనులు మొదలయ్యాయి. గతేడాది సరిగా పంటలు చేతికందక పెట్టుబడులు కూడా చేతికి రాలేదు. ఉద్యానవన రైతులు కూడా దిగుబడులు రాక నష్టాలను చవిచూశారు. ఈ నేపథ్యంలో రైతుల చేతిలో చిల్లిగవ్వలేకుండానే వ్యవసాయ పనులను ప్రారంభించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. విత్తనాలు, పురుగు మందుల కొనుగోలు, పొలం పనులు, కూలీలు ఇతరత్రా వాటికి ఎకరాకు రూ.30వేల వరకు పెట్టుబడులు ఖర్చు చేయాల్సి ఉంది. రైతులు పంట సాగుకోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులున్నాయి.



# పోలవరం ప్రధాన డ్యాంపై కసరత్తు

- నిర్మాణానికి మెటీరియల్ ఎలా

**టిమీడియా, జూన్ 1, అమరావతి బ్యూరో:**



పోలవరం ప్రాజెక్టులో ప్రధాన డ్యాం నిర్మాణానికి అవసరమైన రాయి, వివిధ స్థాయిల (గ్రేడేషన్లు) నల్లమట్టి, ఇసుక, ఇతర ఫిల్టర్ల కోసం వినియోగించే సామగ్రిపై (మెటీరియల్) అన్వేషిస్తున్నారు. ఒకవైపు గ్యాప్-1 ప్రధాన డ్యాం నిర్మాణ పనులకు సన్నద్ధమయ్యారు. మరోవైపు డయాఫ్రం వాల్‌ను 2025 డిసెంబర్ నాటికి పూర్తి చేసి, ఈ ఏడాది నవంబర్ నుంచి సమాంతరంగా గ్యాప్-2 ప్రధాన డ్యాం పనులు చేపట్టాలన్నది వ్యూహం. ఈ రెండింటికీ పెద్ద ఎత్తున రాయి, నల్లమట్టి, ఇసుక అవసరం. ప్రధాన డ్యాం 45.72 మీటర్ల ఎత్తున నిర్మించాలి. గ్యాప్ 1 డ్యాం 540 మీటర్లు, గ్యాప్ 2 డ్యాం 1,750 మీటర్ల పొడవున 45.72 మీటర్ల ఎత్తులో నిర్మించాలి. ప్రస్తుతం గ్యాప్-1 డ్యాం డిజైన్లు కొలిక్కి వస్తుండగా, దీనికి అవసరమైన సామగ్రి అందుబాటులోనే ఉంది. గ్యాప్-2 డ్యాంకు ఉన్న మెటీరియల్ ఎంత? ఇంకా ఎంత అవసరమనే అంశాలను లెక్కిస్తున్నారు. ప్రధాన డ్యాం నిర్మాణంలో డయాఫ్రం వాల్ పైనుంచి నల్లమట్టితో కొంత ఎత్తు వరకు మట్టికట్ట నిర్మిస్తారు. దిగువన ఏడు మీటర్ల వెడల్పు నుంచి పైకి వెళ్లే కొలదీ ఐదు మీటర్ల వెడల్పు ఉండేలా ఏటవాలుగా ఈ నిర్మాణం ఉంటుంది. దీనికి ఆనుకొని ఇసుక, ఇతర ఫిల్టర్లు ఉంటాయి. దీని కోసం రాయి, నీటిని అడ్డుకునే గుణం ఉండే వివిధ గ్రేడుల నల్ల మట్టిని వినియోగిస్తారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో ఒకప్పుడు అన్నీ కొండలే ఉండేవి. నదీ గర్భం అనువుగా లేని కారణంగా పక్కన ఉన్న కొండల్ని తొలిచి, ఊళ్లను ఖాళీ చేయించి స్పిల్‌వేను నిర్మించారు. ఆ కొండల్లో నుంచి లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి, రాయి తొలగించి చుట్టుపక్కల ప్రాంతాల్లో పోశారు. దాన్ని పరిశీలించి ప్రధాన డ్యాం నిర్మాణానికి ఎంత మేర అందుబాటులో ఉంది? ఇంకా ఎంత వరకు సేకరించాల్సి ఉంటుందో లెక్కలను సిద్ధం చేశారు. వివిధ స్థాయిలు (గ్రేడేషన్లు) కలిగిన నల్లమట్టిని ఈ నిర్మాణంలో వినియోగిస్తారు. సీఐ, సీఎల్ రకం 5,00,000 క్యూబిక్ మీటర్లు, సీహెచ్ రకం 6,74,073 క్యూబిక్ మీటర్లు, ఎస్ఎం,ఎస్‌సీ రకం 12,23,787 క్యూబిక్ మీటర్లు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ఇంకా దాదాపు 13,25,057 క్యూబిక్ మీటర్ల మేర నల్లమట్టి అవసరమని నిపుణులు తెలిపారు. పోలవరం ఎగువన కొండ పోచమ్మ గుడి పరిసర ప్రాంతాల్లో గతంలో సేకరించిన భూముల్లో ఈ రకం మట్టి ఉన్న 10 ప్రదేశాలను గుర్తించారు.

### అదనపు వ్యయంపై చర్చ

ఆ మట్టిని ఎంతదూరం నుంచి తీసుకురావాల్సి ఉంటుంది? రవాణాకు ఎంత ఖర్చవుతుంది? తదితర వ్యయాలతో కొత్తగా అంచనాలు రూపొందిస్తున్నారని సమాచారం. దీనివల్ల అదనపు వ్యయం తప్పదా అనే చర్చ సాగుతోంది. వీటికి సంబంధించి లెక్కలు సిద్ధం చేయలేదని విదేశీ నిపుణుల బృందం పేర్కొంది. ప్రధాన డ్యాం నిర్మాణ పనులకు మొత్తం దాదాపు 87.52 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరమని నిపుణుల బృందం లెక్కించింది. ప్రస్తుతం 48.40 లక్షల క్యూబిక్ మీటర్ల మేర రాయిని నిల్వ చేసి ఉంచారు. దీనికి ఇంకా దాదాపు 39.11 లక్షల క్యూబిక్ మీటర్ల మేర అవసరం పడుతుందని తెలుస్తోంది. ఇందుకోసం ప్రాజెక్టు వద్ద ఉన్న 902 కొండలను తవ్వి సేకరించాలని అధికారులు భావిస్తున్నారు.

# నిమ్మ ధర ధమాల్

- ఆందోళనలో రైతులు

**టిమీడియా, జూన్ 1,ఏలూరు:**



నిమ్మ ధర నేల చూపులు చూస్తోంది. ఏడాదిన్నర పాటు రైతుల ఆశలకు అనుగుణంగా ఉన్న ధర గత పది రోజుల నుంచి దారుణంగా పడిపోయింది. ధర ఒక్కసారిగా తగ్గడంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు. అన్ని పంటల్లాగే నిమ్మకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు వ్యాపారుల గుత్తాధిపత్యాన్ని నియంత్రించాలని అన్నదాతలు కోరుతున్నారు. గతేడాది ఇదే సమయంలో కిలో రూ.100 పలికిన ధర ఇప్పుడు రూ.20 కన్నా తక్కువ పలకడం కర్షకులను కలవరపరుస్తోంది. ఏలూరు జిల్లా పెదపాడు, పెదవేగి మండలాల్లో కొబ్బరి తోటల్లో అంతర పంటగా అన్నదాతలు నిమ్మ సాగు చేస్తారు. ఈ రెండు మండలాల్లోనే వేల హెక్టార్లలో నిమ్మ సాగవుతోంది. గతేడాది నిమ్మ ధర బాగుండటంతో కర్షకులు అమాంతం కౌలు ధరలు పెంచేశారు. ఎకరాకు కొన్ని చోట్ల కౌలు లక్ష రూపాయలు ఉంటే మరికొన్ని చోట్ల లక్షన్నర పైనే ఉంది. అయితే ధర బాగుందని అప్పులు చేసి పంటలు తీసుకున్న కౌలు రైతులు ఈసారి ధరలు భారీగా పతనం కావడంతో దిక్కుతోచని అయోమయ పరిస్థితిలో పడ్డారు. కూలీల ఖర్చులు సైతం రాని పరిస్థితి గతేడాది మార్చి నుంచి ఈ ఏడాది ఏప్రిల్ వరకు నిమ్మ ధర పెరుగుతూ వచ్చింది. ఒకానొక స్థాయిలో కిలో 100 రూపాయల పైనే పలికింది. ఆ తర్వాత రూ.50 నుంచి రూ.70 వద్ద స్థిరపడింది. ఈ ఏడాది మే నెల ప్రారంభం నుంచి రేట్ పతనమవుతూ వస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో నిమ్మ ధర రూ.15 నుంచి రూ.20 పలుకుతోంది. ఈ రేట్?కి కాయలు కోసినా కూలీల ఖర్చు రాదని రైతులు వాపోతున్నారు. ధర లేనందున కాయలు కోయకుండానే వదిలేస్తున్నారు. వ్యాపారులు, దళారులు కుమ్మక్కై ధరలు తగ్గిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. పంటను యార్డుకు తీసుకెళ్తే అక్కడ రేట్ లేక తీవ్ర నిరాశకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది అకాల వర్షాలు ధర పతనానికి కారణంగా చెబుతున్నారు. అన్ని పంటల మాదిరే నిమ్మకు సైతం గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులుగా బచ్చురాము

- ధృవపత్రం అందజేసిన నాగబంది యాదగిరి

**టీ మీడియా, జూన్ 1, వనపర్తి బ్యూరో :**



వనపర్తి ఆర్యవైశ్య సంగం పట్టణ అధ్యక్షుడు బచ్చురామును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వనపర్తి పట్టణ ఆర్యవైశ్య అధ్యక్షుడు బచ్చు రాము నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షుడు మాట్లాడుతూ ఆర్యవైశ్యుడు అంటేనే సేవా భావము పదిమందికి సహకరించుకుంటూ పేదవాడికి పట్టెడు అన్నం పెట్టడానికి సిద్ధంగా ఉండేవాడే ఆర్యవైశ్యులు కాబట్టి సమాజంలో సంఘంలో మంచి పేరు తేవాలని మన యొక్క ఆర్యవైశ్య అమ్మవారి గుడిని బలోపేతం చేయాలని అందరిని కలుపుకొని పోవాలని ముఖ్యంగా మనకు మెట్టుపల్లి లోని రెండు ఎకరాల భూమి మన ఆర్యవైశ్య సంఘకు కలదు. ఆ భూమిలో గౌరవంగా ఆర్యవైశ్యులకు ఫంక్షన్ హాల్ కట్టాలని పెద్దలు నాగబంది యాదగిరి, వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు చెప్పడం జరిగింది. కచ్చితంగా కళ్యాణ మండపం ఏర్పాటు చేస్తా అని చెప్పి చెప్పడం జరిగింది. ఆర్యవైశ్యుల సమస్యలు ఏమున్నా చిన్న చిన్న సమస్యలున్న వారికి తగు న్యాయం చేయగలనని తెలపడం జరుగుతుంది. ఎన్నికైన అభ్యర్థి రామకృష్ణా, ఎలక్షన్ ఆఫీసర్ నాగబంది యాదగిరి చేతులమీదుగా ధృవపత్రం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మారం బాలీశ్వరయ్య, పోరి బాలరాజు, మాజీ జిల్లా అధ్యక్షులు దేవరాజు, వనపర్తి ఆర్యవైశ్య యువజన అధ్యక్షుడు బచ్చు వెంకటేశ పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**టీ మీడియా, జూన్ 1, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలో 5వ వార్డుకు చెందిన సూగూర్ కృష్ణ సాగర్ మరణించడం జరిగింది. స్థానిక మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య ఈరపోగు శ్రీనివాసులు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఎల్ఐసి కృష్ణ, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ,గంధం బాలు, ఈరపోగు అంజి,శివ అందరు కలిసి మరణించిన సూగురు కృష్ణ సాగర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**టీ మీడియా,జూన్ 1,గోదావరిఖని :**



గోదావరిఖని లోని గాంధీ నగర్ లో గల గీతాంజలి హై స్కూల్ 2003-2004 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం మార్కండేయ కాలనీ దుర్గనగర్ లోని,లక్ష్మీ ప్రసన్న కాన్ఫరెన్స్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 21 సంవత్సరాల తర్వాత ఎక్కడెక్కడో ఉద్యోగాలు,వ్యాపారాల రీత్యా స్థిరపడిన వారంతా ఒకచోట కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ వారి జీవన స్థితిగతులను తెలుసుకొని రోజంతా ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కంది రవీందర్ రెడ్డి,ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రణీత్ ఫ్లోరా"ను అభివృద్ధి చేస్తాం

- బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్


**టీ మీడియా, జూన్ 1, మేడ్చల్:**



దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్ పల్లిలోని "ప్రణీత్ ఫ్లోరా" లో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు చుట్టూ అటవీ ప్రాంతం ఉండడంతో మురుగునీరు, వ్యర్థ పదార్థాలు బయటకు పోలేని పరిస్థితి ఉందని అధికారులతో మాట్లాడి ఎస్టిపి సదుపాయం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా బహదూర్ పల్లి నుంచి బాచుపల్లి వెళ్లే మార్గంలో రోడ్డంతా పంపులు తిరిగి ఉండడం, వీధిలైట్లు లేకపోవడంతో వాహనాలు అధిక వేగంతో రావడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రణీత్ ఫ్లోరాకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని త్వరలోనే మంజీరా నీటి సరఫరా కనిపిస్తామని అన్నారు. అదే విధంగా ప్రాధాన్యత క్రమంలో ఒక్కొక్కటిగా అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ అన్ని రకాల మౌలిక వసతులను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు రవికుమార్ రెడ్డి, వెంకటరమేష్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, రవితేజ, మహేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణ యాదవ్,, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, దుండిగల్ మున్సిపాలిటీ యూత్ అధ్యక్షులు మైసిగారి శ్రీకాంత్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్, మధు మేకల, ప్రణీత్ ఫ్లోరా అపార్ట్మెంట్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణోత్సవంలో పాల్గొన్న కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**టీ మీడియా, జూన్ 1, మేడ్చల్ :**



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని నల్లగండ్ల శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఆహ్వానం మేరకు కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ స్వామివారి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం శ్రీ శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

## తెలంగాణ కల్చరల్ సొసైటీ

- సింగపూర్ ఆధ్వర్యంలో ఫ్యామిలీ డే

**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో :**



తెలంగాణ కల్చరల్ సొసైటీ సింగపూర్ (టీసీఎస్?ఎస్?) ఆధ్వర్యంలో 'ఫ్యామిలీ డే'ను ఇక్కడి ఈస్ట్ కోస్ట్ పార్క్(ఈసీపీ), సింగపూర్?లో మే 31న ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ ఫ్యామిలీ డేలో సుమారు 200 మంది టీసీఎస్ఎస్?కు చెందిన లైఫ్ మెంబెర్స్ ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతిని, ఆటలను భవిష్యత్? తరాలకు అందించేందుకు టీసీఎస్?ఎస్? సభ్యులు వివిధ రకాల భారతీయ సంప్రదాయ ఆటలైనటువంటి సంచి దుంకుడు, కచ్చకాయలు, ఇతర వినోద భరిత ఆటలు అంత్యాక్షరి, స్పూన్ మార్బుల్, దం చరాడ్స్, తంబోలా మొదలగు ఆటలు ఆడించి అనంతరం బహుమతులను అందజేశారు.

**ఘనంగా ఫ్యామిలీ డే**

అనంతరం అందరూ కలిసి విందు భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీసీఎస్ఎస్ లైఫ్ మెంబెర్స్ మాట్లాడుతూ ఎలాంటి హంగు ఆర్భాటాలు, లాభాపేక్ష లేకుండా చేస్తున్న కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శప్రాయం, అభినందనీయమని వివరించారు. టీసీఎస్ఎస్ లైఫ్ మెంబెర్స్ ఫ్యామిలీ డే - 2025 విజయవంతమయ్యేందుకు సహకరించిన, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి సొసైటీ అధ్యక్షులు గడప రమేష్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు

**దాతలకు ధన్యవాదాలు**

ఈ కార్యక్రమంలో టీసీఎస్?ఎస్? ప్రధాన కార్యదర్శి రాము బొందుగుల, కోశాధికారి నంగునూరి వెంకట రమణ, సొసైటీ ఉపాధ్యక్షులు బసిక ప్రశాంత్ రెడ్డి, దుర్గ ప్రసాద్, భాస్కర్ గుప్త నల్ల, జూలూరి సంతోష్ కుమార్ ఉపాధ్యక్షురాలు మిర్యాల సునీత రెడ్డి, సంస్థాగత కార్యదర్శి కాసర్ల శ్రీనివాస రావు, ప్రాంతీయ కార్యదర్శులు బొడ్ల రోజా రమణి, నడికట్ల భాస్కర్, శశిధర్ రెడ్డి, రవి కృష్ణ విజాపూర్, సంతోష్ వర్మ మాదారపు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన వారు మాట్లాడుతూ సొసైటీకి సహాయ సహకారాలు అందిస్తున్న సింగపూర్?లో ఉన్న తెలంగాణ వాసులకు, అందరూ తెలుగు వారికి, దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రమేష్ గడప, రాము బొందుగుల వెంకటరమణ నంగునూరి, కల్వ లక్ష్మణ్ రాజు మొదలగు వారు సమన్వయ కర్తలుగా వ్యవహరించారు.

స్థానిక సంస్థలకు సమదించి చేసిన /చేసే /చెయ్యాల్సిన అభివృద్ధి పనులు,చేసిన/చెయ్యాల్సిన /చేసే పోరాటాలు, పరిష్కరించాల్సిన సమస్యలు తదితర విషయాలు చిత్రమాలికలతో 36 ఎళ్ల పాటు ఫీల్డ్ అనుభవం ఉన్న జర్నలిజం తో మల్టి కలర్,ప్రింట్/ఆన్లైన్ ఎడిషన్స్ మరియు వీడియో లు /ఫోటోలు మ్యాటర్ తో కలిపి అంశాలు వారీగా,మీ వాయిస్ తో కలిపి న్యూస్ వెబ్ సైట్ లింక్ లు (యూట్యూబ్ లాగ) స్వల్ప ఖర్చు తో విస్తృత ప్రచారం కోసం తయారు చేసి ( జి ఎస్టీ బిల్లు కూడా) ఇవ్వ బడును.

వివరాలుకు : 8919710365, 8498972434, 7382990365

T MEDIA

## జూన్ 14న నేషనల్ లోక్ అదాలత్

- ఎస్సై వి.నరేందర్

**టీ మీడియా ,జూన్ 1,ఆత్మకూర్:**



ఆత్మకూరు మండల గ్రామ ప్రజలు జూన్ 14వ తారీఖున కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉంటుంది, కాబట్టి మీ మీద కానీ, లేదా మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకునేందుకు అవకాశం వచ్చినదని ఎస్సై తెలిపారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు జూన్ 01 నుండి జూన్ 14 వరకు సంబంధిత పోలీసు స్టేషన్ నీ సంప్రదించినట్లయితే అట్టి వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించబడుననీ ఎస్సై అన్నారు. రాజీ పడే కేసులవివరాలుఏమంటేయాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్ పన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు మొదలైనవి,అక్రమ రవాణా (ఇసుక, మట్టి, కట్టెలు, మద్యం మరియు ఇతరములు), పేకాట కేసులు, లాక్డౌన్ కేసులు, ట్రాఫిక్ రిలేటెడ్ కేసెస్, ఫ్యామిలీ మ్యాటర్స్, గుట్కా కేసులు. ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉంది. కాబట్టి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరనీ ఆత్మకూర్ ఎస్సై వి నరేందర్ తెలిపారు.

## షెటిల్ కోర్ట్ ప్రారంభించినకొలన్ హన్మంత్ రెడ్డి

**టీ మీడియా, జూన్1, మేడ్చల్ :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో కృష్ణ నూతనంగా ఏర్పాటు చేసుకున్న షెటిల్ కోర్ట్ ని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్, సిద్దనోల సంజీవ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లగూడెంలో వైభవంగా గంగమ్మ జాతర

**టి మీడియా, జూన్ 1, పినపాక ప్రతినిధి:**



అశ్వాపురం మండలం లోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో యాదవుల ఆరాధ్యదైవమైన గంగమ్మ తల్లి జాతర ఘనంగా ఆదివారం ఉదయం నుండే ఆలయం భక్తులతో కోలాహలంగా మారింది. గంగమ్మ ఆలయంలో గంగమ్మ, పోతురాజు లకు భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరై తమ మొక్కులు చెల్లించుకున్నారు. యాదవులు కుటుంబసమేతంగా జాతరకు తరలిరాగా, యాదవ సోదరులు డప్పు వాయిద్యాలతో కాళ్లకు గజ్జెలు కట్టి ఊరేగుతూ సందడిచేశారు. మహిళలు బోనాలు ఎత్తుకొని గంగమ్మతల్లి గుడిచుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యం, చీరెలు, సారెలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ,చిన్నలు, పెద్దలు, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏటీఎంలో భారీ చోరీ

- లగ్జరీ కారులో వచ్చి మరీ దోచేశారు

**టిమీడియా, జూన్1,హుజూర్‌నగర్ :**



దొంగలు ఇళ్లనే కాదు ఏటీఎంలనూ కూడా వదలడం లేదు. అర్ధరాత్రి సమయాల్లో ఇలాంటి దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో ఏటీఎంల వద్ద దొంగలు మెషీన్?లను పగులగొట్టి డబ్బు దోచుకున్నారనే అనే వార్తలు ఎక్కువగా వింటున్నాము. తాజాగా సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగర్ ఎస్‌బీఐ ఏటీఎంలో రూ.20 లక్షలను కాజేశారు. ఈ విషయంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సూర్యాపేట జిల్లా హుజూర్?నగర్? లింగగిరి రోడ్డులో ఎస్‌బీఐ ఏటీఎంలో భారీ చోరీ జరిగింది. రాత్రి సుమారు 2 గంటల సమయంలో కొందరు దుండగులు గ్యాస్ కట్టర్ల సాయంతో ఏటీఎంను ధ్వంసం చేశారు. అందులోని రూ.20 లక్షల నగదును అపహరించి ఏటీఎంకు నిప్పు అంటించారు. అనంతరం అక్కడి నుంచి ఫ్యాచునర్ కారులో వెళ్లిపోయారు.



## రేపటి నుండి మటన్ ,చికెన్, చాపలు అమ్మకాలు బంద్

**టీ మీడియా ,జూన్ 1, ఆత్మకూర్ :**

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలో మూడు నాలుగు ఐదు తేదీలలో పోచమ్మ, కర్రెమ్మ లింగమయ్య, కోట మైసమ్మ, కట్ట మైసమ్మ భూ లక్ష్మమ్మ, గ్రామ నాభి (బొడ్రాళ్ల) పండుగ నేపథ్యంలో పట్టణంలో మటన్ షాపులు, చికెన్ షాపులు చేపల విక్రయాలు బందు చేయాలని నిర్వాహకులు కోరగా చేస్తున్నట్లు నిర్వాహులు తెలిపారు. ఆత్మకూరు లో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బొడ్డు రాళ్ల పండుగ ను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ వారికి అన్ని కుల సంఘాలు సహకరించి పట్టణ పేరు ప్రతిష్ఠలు తేవాలని కమిటీ సూచించారు.

## పోలీస్ సేవా పతకాలు ప్రకటించిన ప్రభుత్వం

**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో :**




తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పోలీసు సేవా పతకాలను ప్రకటించింది. ఈ మేరకు హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులకు వివిధ విభాగాల్లోని అందించిన సేవలకుగాను ఈ పతకాలు లభించాయి. పోలీసుశాఖలో పని చేసే గ్రేహౌండ్స్ విభాగానికి చెందిన తొమ్మిది మందికి శౌర్య పతకం అందగా, 16 మందికి మహోన్నత సేవా పతకం, 92 మందికి ఉత్తమ సేవా పతకం, 47 మందికి కఠిన సేవా పతకం, 461 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి. అవినీతి నిరోధక శాఖలో ఒకరికి మహోన్నత సేవా పతకం, నలుగురికి ఉత్తమ సేవా పతకం, మరో 17 మందికి సేవా పతకాలు దక్కాయి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన ఒకరికి ఉత్తమ సేవా పతకం, మరో ఐదుగురికి సాధారణ సేవా పతకాలు అందాయి. డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఫైర్ సర్వీసులో ఇద్దరికి శౌర్య పతకం, ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 14 మందికి సాధారణ సేవా పతకాలు దక్కాయి. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ విభాగంలో ఒకరికి మహోన్నత సేవా పతకం, ముగ్గురికి ఉత్తమ సేవా పతకం, 15 మందికి సాధారణ సేవా పతకాలు లభించాయి.



## సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులను పరిశీలించిన రేగా

**టి మీడియా, జూన్ 01, పినపాక ప్రతినిధి:**

అశ్వాపురం మండల కేంద్రంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ , డివైడర్ నిర్మాణ పనులను ఆదివారం బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు,పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు పరిశీలించారు. నాణ్య మైన వస్తువులు, పరికరాలు వినియోగించాలని గుత్తేదారుకు సూచించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోడిఅమరేందర్యాదవ్, మాజీఎంపీపీకొల్లుమల్లరెడ్డి, మాజీవైస్ ఎంపీపీకంచుగట్ల వీరభద్రం, పార్టీప్రధాన కార్యదర్శిమర్రిమల్లారెడ్డి, జాలే రామకృష్ణారెడ్డి, ఈదరసత్యనారాయణ, కుర్రినాగేశ్వరరావు, నూకరపురమేష్, ముద్దందులకృష్ణ, చిలకవెంకటరామయ్య, చుంచురామ్మూర్తి, వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు గద్దల రామకృష్ణ, బూర్గంపాడు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుంపెన శ్రీను,తూము చిన్న రాఘవులు,చావా వీర రాఘవులు, దావా వీరస్వామి, శివారపు డాక్టర్ బాబు, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గజ్జి లోహిత్ యాదవ్, శేఖర్, అశోక్, తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు

- రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్ని వర్గాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు అన్ని రంగాలలో కొనసాగుతున్న అన్యాయాలను చూసి సహించలేక తమ నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు డిప్యూటీ స్పీకర్ పదవిని త్యజించి 2001లో టీఆర్ఎస్ స్థాపించారన్నారు. మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గాన్ని కేసీఆర్ అనుసరించి మహెూద్యమాన్ని నిర్మించారని ,తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి ప్రజల చిరకాల ఆకాంక్షను సాకారం చేశారని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అభివృద్ధి,సంక్షేమం రెండు కండ్లుగా మహానేత కేసీఆర్ పదేళ్ల సుపరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారన్నారు. పాతబడిపోయిన రాష్ట్ర ప్రధాన పరిపాలనా కేంద్రం సచివాలయాన్ని అధునాతనంగా, అద్భుతంగా కట్టించి, దానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెట్టడం జరిగిందన్నారు. నగరం నడిబొడ్డున, సచివాలయానికి సమీపాన 125 అడుగుల మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ నెలకొల్పడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. నేరాలను అరికట్టేందుకు,ప్రజల భద్రతకు అధునాతన సాంకేతిక విలువలతో కూడిన పోలీస్ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ మహానగరంలో వాహనాల రాకపోకలు సజావుగా ముందుకు సాగేందుకు గాను పలు ఫ్లైఓవర్స్,అండర్ పాసులు నిర్మించారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన సుస్థిరమైన పాలన కొనసాగుతుండడం,శాంతిభద్రతలు సజావుగా ఉండడం, సరళమైన విధానాలతో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు తరలివచ్చాయని, అమెజాన్, గూగుల్,మైక్రోసాఫ్ట్, ఆపిల్,ఉబెర్, ఇన్ఫోసిస్ తదితర బహుళజాతి సంస్థలు పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాయని ఎంపీ రవిచంద్ర చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా 23 జిల్లాలను ఏర్పర్చి ప్రభుత్వ శాఖలన్నింటిని ఒకేచోట చేరుస్తూ కలెక్టరేట్లను కట్టించారని, వైద్య, నర్సింగ్ కళాశాలలను ప్రారంభించారని ఎంపీ వద్దిరాజు కొనియాడారు. మహానేత కేసీఆర్ కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేసి మూడేళ్ల స్వల్ప కాలంలోనే పూర్తి గావించి సుమారు 2,45,000 ఎకరాలకు సాగునీళ్లను సమృద్ధిగా అందించి తెలంగాణను సస్యశ్యామలంగా, అన్నపూర్ణగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఇక సంక్షేమం విషయానికొస్తే, కేసీఆర్ పేద బడుగు బలహీన వర్గాల వారందరికి మేలు జరిగేలా పథకాలు, కార్యక్రమాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుపర్చారని ఎంపీ రవిచంద్ర చెప్పారు. అన్ని వర్గాల పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో నాణ్యతా ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యనందించేందుకు 1104 గురుకులాలను నడిపించిన గొప్ప పాలనాదక్షులు కేసీఆర్ అని పేర్కొన్నారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే యువత కోసం ఓవర్సీస్ పథకాన్ని ప్రవేశపెట్టి 20లక్షల చొప్పున ఉచితంగా సాయమందించారని ఎంపీ రవిచంద్ర తెలిపారు. వృద్ధాప్య,వితంతు,గీత,నేత,బీడీ కార్మికులు, వికలాంగులకు పింఛన్ సాయాన్ని పెంచారని, కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ పథకాలు తెచ్చి పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు రూ. 1,00,116 ఉచితంగా అందించారన్నారు. మాతా శిశు సంరక్షణకు కేసీఆర్ కిట్,అమ్మ ఒడి కార్యక్రమాలు,అంగన్ వాడీల ద్వారా, ప్రభుత్వ పాఠశాలల్లో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించారని ఎంపీ వద్దిరాజు వివరించారు. ఇదంతా కూడా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు, సుదీర్ఘ రాజకీయ,పాలనానుభవం కలిగిన కేసీఆర్ తోనే సాధ్యమయిందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా కేసీఆర్ సుపరిపాలనను మరోసారి గుర్తు చేస్తూ తెలంగాణ వాసులు,దేశవిదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

- మాజీ ఎంపీ నామనాగేశ్వరరావు



**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మహెూన్నత ఉద్యమంలో అమరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలను ఈ సందర్భంగా మనమందరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, గాంధీజీ చూపిన అహింసా మార్గంలో శాంతియుత ఉద్యమాన్ని నడిపించి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చారని నామ చెప్పారు. తాను 15వ లోక్‌సభలో పార్లమెంటరీ పార్టీ నేతగా ఉన్న సమయంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పునర్విభజన బిల్లు ప్రవేశపెట్టడం జరిగిందని, దానికి అనుకూలంగా తానే మొట్ట మొదటి ఓటు వేశానని నామ వివరించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేశారని, రైతుబంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణలక్ష్మీ, ఆసరా పెన్షన్లు పెంపు, కేసీఆర్ కిట్టు, కంటి వెలుగు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా పేద, బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం గురుకుల పాఠశాలలను పెద్ద సంఖ్యలో నెలకొల్పారని నామ పేర్కొన్నారు. కేసీఆర్ విజయవంతంగా అమలు చేసిన పథకాలు, కార్యక్రమాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచాయన్నారు. తెలంగాణ సమాజంలో ప్రతి వర్గానికి ప్రాతినిధ్యం కల్పిస్తూ, అభివృద్ధికి దోహదపడే విధంగా కేసీఆర్ పాలన సాగిందని తన ప్రకటనలో నామ పేర్కొన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా గిట్టుబాటు ధరలు, బస్తీ దవాఖానాలు, ఆర్టీసీ ద్వారా మెరుగైన రవాణా సేవలు అందిస్తూ తెలంగాణ రాష్ట్రం కొత్త ప్రస్థానానికి బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే నాంది పలికిందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని కేవలం ఉత్సవంగా కాక, అమరుల త్యాగాల గొప్పతనాన్ని స్మరించుకునే పర్వదినంగా, ఉద్యమ సంకల్పాన్ని నిలబెట్టే స్ఫూర్తిదాయక రోజుగా జరుపుకోవాలని మాజీ ఎంపీ నామ బీఆర్ఎస్ శ్రేణులు,అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. యువత ఈ ఉద్యమ చరిత్రను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి పాలకులు బాధ్యతగా పని చేయాలని సూచించారు.

## బీసీఎఫ్ జిల్లా కార్యదర్శిగా బోల్లెద్దుల కృష్ణయ్య

**టీ మీడియా, జూన్ 1, వనపర్తి బ్యూరో :**



బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్న రాములు ముదిరాజ్ నివాస గృహంలో బొల్లెద్దుల కృష్ణయ్య కు బిసిఎఫ్ కండువా చేసి బిసిఎఫ్ లోకి ఆహ్వానించారు . ఆయన కు బిసిఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శిగా నియామక పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో తీవ్రమైన అన్యాయంకు గురి అయినబీసీలకు రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ ప్రకటించినప్పటికీ అధికారికంగా జీవో ఇవ్వకపోవడం బాధాకరం . ఒకవేళ జీవో ఇచ్చిన చట్టబద్ధంగా పరిగణించబడదు కాబట్టి పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆర్డినెన్స్ ద్వారా చట్టబద్ధమైన రిజర్వేషన్ వచ్చేవరకు దేశవ్యాప్తంగా బీసీలు పోరాటం చేయాల్సిందేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు . బీసీలకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయించాలని, మహిళా బిల్లును సవరించి 33 శాతం నుండి 50 శాతానికి పెంచి జనాభా దామాషా ప్రకారం కుల వర్గీకరణ చేసి విడుదల చేయాలనికేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అమడబాకుల రామన్ గౌడ్ మాజీ ఎంపిటిసి , ఏర్పుల తిరుపతి పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

- విజయవంతం చేయాలి
- బీఅర్ఎస్ సోషల్ మీడియా మాధవరావు



**టీ మీడియా జూన్ 1, వనపర్తి బ్యూరో :**
బీఅర్ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరం ను విజయవంతం చేయాలని బీఅర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జూన్ 2, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్బంగా వనపర్తి బీఅర్ఎస్ సోషల్ మీడియాఅధ్యక్షులు మాధవరావుసునీల్వాల్మీక ఆధ్వర్యంలోనిర్వహిస్తున్న శ్రీసాయినేత్రాలయకంటి ఆసుపత్రిసంయుక్తంలో ఉచితకంటి వైద్యశిబిరం వనపర్తిజిల్లాప్రజలు వినియోగించుకోవాలని తెలపడంజరిగింది. జూన్ 2 సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు శ్రీ అభయాంజనేయ రామలింగేశ్వర స్వామి దేవస్థానం దగ్గర, 20వ వార్డు, గాంధీనగర్, వనపర్తి దగ్గరకావున వనపర్తి ప్రజలు, పార్టీ శ్రేణులు అందరు ఈ శిబిరంలో పాల్గొనాలి అని కోరడం జరిగింది.

## పదవతరగతి పూర్వ విద్యార్థుల కలయిక

**టీ మీడియా,జూన్ 1,గోదావరిఖని :**



గోదావరిఖని మార్కండేయ కాలనికి చెందిన వాణి విద్యా విహార్ పాఠశాలలో చదువుకున్న 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఎంతో ఘనంగా ఆదివారం నిర్వహించటం జరిగింది. అడ్డగుంటపల్లి ఎస్.ఎస్ బ్యాంకెట్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుమారు 100 మంది పైచిలుకు పూర్వ విద్యార్థులు పాల్గొనగా చిన్న నాటి చదువుకున్న గత స్మృతులను తలుచుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు చదువు నేర్పించిన గురువులను సన్మానించారు. ఆటపాటలతో చిన్ననాటి ఆత్మీయతనుపంచుకున్నారు.

## స్కూల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జూన్ 1, పెద్దపల్లి బ్యూరో :**



పెద్దపల్లి పట్టణ కేంద్రంలో సురభి కాలనీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్ ఇంటర్నేషనల్ స్కూల్ ను స్థానిక నాయకులతో మరియు స్కూల్ యాజమాన్యంతో కలిసి ప్రారంభించిన గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్కూల్ యాజమాన్యం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్టీల్ ఎంటర్ ప్రైజెస్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జూన్ 1, మేడ్చల్:**



కొంపల్లి మున్సిపాలిటీ పరిధి దూలపల్లి స్టీల్ సిటీ నందు నూతనంగా ఏర్పాటుచేసిన చేసిన "ఐ.కె.స్టీల్ ట్రేడర్స్ అండ్ రాయల్ స్టీల్ ఎంటర్ ప్రైజెస్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్య నారాయణ, హేమలతా సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, ఇబ్రహీం ఖాన్, అబ్దుల్ ఆరిఫ్, సయ్యద్ మెహరాజ్, మొయిన్ పటేల్, మహమ్మద్ ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**టి మీడియా, జూన్ 01, పినపాక ప్రతినిధి:**




అశ్వాపురం మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన చెట్టిపల్లి సీత కుటుంబీకులు గత వారం మేడారం సమ్మక్క సారక్క దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా, ప్రమాదవశాత్తు తాడ్వాయి సమీపంలో వీరు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ వాహనానికి ఇసుక లారీ ఢీకొట్టడంతో చెట్టిపల్లి సీత , నూప దుర్గ మృతి చెందారు. గాయపడిన ముడియం సమ్మయ్య కుటుంబాలని ఆదివారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పరామర్శించి, వారికి ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి ఎటువంటి సాయం వచ్చిన మీ ఎమ్మెల్యేగా నేను ఉన్నానని మర్చిపోవద్దని ధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, గాదె కేశవరెడ్డి , ఓరుగంటి రమేష్ , పిట్ట కృష్ణారెడ్డి , గొల్లపల్లి నరేష్ , మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలిసిన వ్యక్తుల పేర్లతో బురిడీ

- ఆదమరిస్తే వాట్సప్ గల్లంతు

**టీ మీడియా,జూన్ 1,గోదావరిఖని :**
ఇది వాట్సప్ లోకం,చాలామంది దానిని చూడకుండా ఎక్కువసేపు ఉండలేరు. అందుకే సైబర్ నేరగాళ్లు దానిపై కన్నేశారు. ఆదమరిస్తే వాట్సప్‌ను కొట్టేస్తున్నారు. అంటే అందులోని ఫోన్ నంబర్లు, ఫొటోలు, వీడియోలు, వృత్తిపరమైన...వ్యక్తిగతమైన సమాచారం అంతా చోరీ చేయడం అన్నమాట. వనజ ఒక గృహిణి. ఇటీవల ఆమె పిల్లలు చదువుతున్న విద్యాసంస్థలో పనిచేసే ఉపాధ్యాయురాలి ఫోన్ నంబర్ నుంచి ఒక మెసేజ్ వచ్చింది. 'నా వాట్సప్ రీ ఇన్‌స్టాల్ చేసుకుంటున్నా.. పొరపాటున నా నంబర్ బదులు మీది ఇచ్చా...కోడ్ మీకు వచ్చింది.. దాన్ని నాకు పంపండి'అన్నది దాని సారాంశం. తెలిసిన వ్యక్తే కదా అన్న ఉద్దేశంతో వనజ తనకు వచ్చిన కోడ్‌ను ఆమెకు పంపారు. అంతే..వెంటనే వనజ వాట్సప్ పనిచేయడం మానేసింది. ఏమైందో అర్థం కాక ఆమె అయోమయానికి గురయ్యారు. నిపుణులతో మాట్లాడితే వాట్సప్‌ను నేరగాళ్లు వారి అధీనంలోకి తెచ్చుకున్నారని చెప్పారు. ఇలా పావులు కదుపుతారు...సైబర్ నేరగాళ్లు రకరకాల మార్గాల్లో అనేక మంది ఫోన్ నంబర్లు, ఫొటోలు, మెయిల్ ఐడీల వంటి వివరాలు సంపాదిస్తారు. వాటి ద్వారా పావులు కదపడం మొదలు పెడతారు. సమాచారాన్ని తస్కరించేందుకు వారి ఫోన్లో ఆయా వ్యక్తుల వాట్సప్‌ను ఇన్‌స్టాల్ చేసేందుకు ప్రయత్నిస్తారు. వనజకు మెసేజ్ పంపినట్లే ఇతరులకు కూడా మెసేజ్ పంపి కోడ్ కోసం తొందర పెడతారు. కోడ్ పంపితే వనజకు ఎదురైన అనుభవమే వారికీ ఎదురవుతుంది. వాట్సప్ నేరగాడి అధీనంలోకి వెళ్లిపోతుంది. గొలుసుకట్టు కథ మొదలు..ఇదొక గొలుసుకట్టు మోసం. ఒకరి వాట్సప్ అధీనంలోకి తెచ్చుకోగానే నేరగాడు అందులో ఉన్న వారందరికీ మెసేజ్‌లు పంపడం మొదలుపెడతాడు. వాట్సప్ రీయాక్టివేషన్‌లో భాగంగా పొరపాటున తన నంబర్ బదులు మీ ఫోన్ నంబర్ ఇచ్చానని మళ్లీ పాత కథే చెబుతాడు. వచ్చిన కోడ్‌ను తనకు పంపమని అడుగుతాడు. అడుగుతున్నది తెలిసిన వ్యక్తి, ఫోన్ నంబర్ కూడా తెలిసిన వారిదే కాబట్టి సాధారణంగా ఎవరికీ అనుమానం రాదు. వచ్చిన కోడ్‌ను పంపుతారు. దాంతో వారి వాట్సప్‌లో డేటా మొత్తం చోరీ చేసి వాటి ద్వారా మరింత మందిని బోల్తా కొట్టిస్తాడు. డేటాను అడ్డం పెట్టుకొని బెదిరిస్తాడు. మోసాలకు దిగుతాడు. అత్యవసరంగా డబ్బు అవసరం పడిందనీ అడగవచ్చు. ఒకసారి మన వాట్సప్ మరో వ్యక్తి అధీనంలోకి వెళితే అందులోని సమాచారంతో సైబర్ నేరగాళ్లు ఎంతకైనా తెగించవచ్చు. మనమే అడిగినట్లుగా అత్యవసరంగా డబ్బు అవసరం పడిందని మెసేజ్‌లు పెట్టవచ్చు. అడుగుతున్నది తెలిసిన వ్యక్తే కదా అని చాలామంది డబ్బు పంపే అవకాశం ఉంది. అలానే మన వాట్సప్‌లో బ్యాంకు ఖాతాకు సంబంధించిన వివరాలు ఉంటే అందులో ఉన్న డబ్బంతా కొట్టేయవచ్చు. చాలామంది ఎవరైనా మిత్రులు, బంధువులు షాపింగ్‌కు వెళ్లినప్పుడు తమ క్రెడిట్‌కార్డును ఫొటో తీసి వారికి పంపుతారు. దాని ద్వారా వారు చెల్లింపులు జరుపుతారు. ఇలా వాట్సప్‌లో ఉన్న క్రెడిట్‌కార్డు ఫొటో నేరగాళ్లకు చిక్కితే దాన్ని దుర్వినియోగం చేస్తారు. ఫొటోలు, వీడియోలను మార్ఫింగ్ చేసి,సోషల్ మీడియాలో పెడతామని బెదిరింపులకు దిగవచ్చు.



ఎలా బయటపడాలంటే, అసలు ఎవరూ కూడా మరో వ్యక్తి నంబర్‌తో వాట్సప్‌ను రీయాక్టివేట్ చేసుకోరు. ఒకవేళ అలా ఎవరైనా చేసినట్లు చెబితే దాన్ని అనుమానించాలి. మళ్లీ అసలు నంబర్ ద్వారా రీయాక్టివేట్ చేసుకోవాలని చెప్పాలి. "ఒకవేళ పొరపాటున కోడ్ పంపడం వల్ల వాట్సప్ నేరగాడి అధీనంలోకి వెళితే అసలు వ్యక్తి వాట్సప్ పనిచేయడం ఆగిపోతుంది. అటువంటప్పుడు తెలిసిన వ్యక్తులకు ఫోన్ చేసి,వారి ఫోన్లలో తన పేరుమీద ఉన్న వాట్సప్ ఖాతా తెరిచి,దాన్ని 'రిపోర్ట్' చేయమని చెప్పాలి" అని సైబర్ ఫోరెన్సిక్ నిపుణులు పాటిబండ్ల ప్రసాద్ సూచించారు. ఎక్కువ మంది రిపోర్ట్ అని కొట్టగానే వాట్సప్ ఆటోమెటిక్‌గా 24 గంటలపాటు ఆ ఖాతాను బ్లాక్ చేస్తుందని,తర్వాత అసలు వ్యక్తి మళ్లీ తన నంబర్ ద్వారా వాట్సప్ రీయాక్టివేట్ చేసుకోవచ్చని ఆయన వివరించారు.

## విద్యార్థులు ప్రపంచ స్థాయి జ్ఞానాన్ని పొందాలి

- ఎమ్మెల్యే గడ్డం వినోద్



**టీ మీడియా, జూన్ 1, బెల్లంపల్లి:**
కాసిపెట మండలం ముత్యంపల్లి గ్రామానికి చెందిన తీగల శ్రీనివాస్ రావు సుజాత ల కుమారుడు ఆశ్రిత్ ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ క్యాంప్ కార్యాలయంలో శాలువతో సన్మానించి ల్యాప్ టాప్ ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల ప్రపంచంతో పోటీ పడే విదంగా చదువులో ముందుకు సాగాలన్నారు. ఉన్నత విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. విద్యార్థుల ఉన్నత విద్యాబ్యాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జాతీయ స్థాయి జె ఈ ఈ ఎంట్రెన్స్ ద్వారా మంచి ర్యాంక్ సాధించి సెంట్రల్ యూనివర్సిటీ లో ప్రవేశం పొంది విద్యను అభ్యసిస్తున్న తీగల ఆశ్రిత్ ని భవిష్యత్ లో గొప్ప స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిసి విద్యార్థుల ఉన్నత విద్యను ప్రోత్సహించాలని ఉద్దేశ్యంతో వారికి ల్యాప్ టాప్లనుఅందజేసిందన్నారు. ఏల్లప్పుడూ విద్యార్థులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతూ మా మండలం నుండి సెంట్రల్ యూనివర్సిటీ లో విద్యానభ్యసించే ఆశ్రిత్ ని అభినందించారు. అనంతరం బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ని తీగల శ్రీనివాస్ రావు కాసిపెట మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆర్ డి ఓ హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ కాసిపెట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్,ప్రధాన కార్యదర్శి మైదం రమేష్, నాయకులు మెరుగు శ్రీనివాస్, విద్యార్థి తండ్రి తీగల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం.. కదం తొక్కుదాం

- మాజీమంత్రి విడదల రజిని పిలుపు



**టీ మీడియా, జూన్ 1,చిలకలూరిపేట :**
నియోజకవర్గంలో జూన్ 4వ తేదీన వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో జరగనున్న 'వెన్నుపోటు దినం' కార్యక్రమ పోస్టర్‌ను పార్టీశ్రేణులతో కలిసి మాజీ మంత్రివర్యులు విడదల రజిని వారి నివాసంలో ఆవిష్కరించారు. ప్రజల మద్దతుతో జరిగే ఈ నిరసన ర్యాలీను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ నాయకులకు కార్యక్రమ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు విడదల రజిని గారు మాట్లాడుతూ 365 రోజుల్లో ఒక్కహామీ నెరవేర్చని ప్రభుత్వం...2024 జూన్ 4న అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 'సూపర్‌సిక్స్' తో పాటు మరో 143 హామీలు ఇచ్చిన చంద్రబాబు, ఏడాది గడిచినా ఒక్కదాన్ని కూడా అమలు చేయలేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను లక్ష్యంగా చేసుకుని కుట్రలు

## వడ్డే తులిశమ్మ వర్ధంతి



- నివాళులర్పించిన నాయకులు

**టీ మీడియా, జూన్ 01, సింగరేణి (కారేపల్లి):**
వైరా ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ అత్త వడ్డే తులిశమ్మ ప్రధమ వర్ధంతి ఆదివారం విశ్వనాధపల్లిలో ఘనంగా నిర్వహించారు. తులిశమ్మ చిత్రపటానికి మాజీ జెడ్పిటిసిలు బాణోత్ దేవ్లా నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు ,సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, నాయకులు అజ్మీర వీరన్న, తాతా వెంకటేశ్వర్లు, సీపిఐ (ఎం) మండల కమిటీ సభ్యులు వల్లభినేని మురళి లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వడ్డే తులిశమ్మ సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో ముత్యాల వెంకటప్ప రావు, ఖమ్మం హాస్టల్ అసోసియేషన్ నాయకులు నల్లమోతు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, చెరుకుమల్ల నిర్మల, వడ్డే పద్మావతి, నున్న రమేష్ పాల్గొన్నారు.

# దేశంలోనే అతి పెద్ద సొరంగ మార్గం

చేరుకొని అక్కడి పరిస్థితులు గమనించారు. ఎస్?ఎల్?బీసీ సొరంగం పనులు టీబీఎంతో తవ్వకాలు అసాధ్యం అని, బ్లాస్టింగ్, డ్రిల్లింగ్ విధానంలో తవ్వకాలు చేపట్టాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు చేశారు. దీంతో ఎస్?ఎల్?బీసీ టన్నెల్‌కు రూ.కోట్లు వెచ్చించి తీసుకొచ్చిన టీబీఎం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, ప్రభుత్వానికి ఆర్థిక భారంతో తెల్లగుర్రంలా మిగిలిపోతుందని సందేహాలు వస్తున్నాయి. మొత్తం ఎస్?ఎల్?బీసీ సొరంగం 43.93 కిలోమీటర్లు పొడవు కాగా ఇన్‌లెట్ వైపు నుంచి 13.93 కిలోమీటర్లు పూర్తి అయ్యింది. ఔట్‌లెట్ వైపు నుంచి 20.49 కిలోమీటర్లు తవ్వారు. మిగిలిన 9.53 కిలోమీటర్లు ఇంకా తవ్వాల్సి ఉండగా ఇప్పటి పరిస్థితుల్లో ఈ సొరంగం పనులు ఆలస్యంగా సాగుతున్నాయని పలువురు అంటున్నారు.

**నిపుణుల కమిటీ చర్చిస్తుంది**

ఎస్ఎల్‌బీసీ ఔట్‌లెట్ పనులు ఇంకా ప్రారంభం కాలేదని డీఈ చక్రపాణి తెలిపారు. టీబీఎంతో డ్రిల్లింగా లేదా బ్లాస్టింగ్‌తో డ్రిల్లింగా ఏది ఉత్తమం అనే అంశంపై చర్చలు జరుగుతున్నాయని అన్నారు. టీబీ ఎంతో ఎంత వరకు పని చేయాలో అంత వరకు చేయాలా అనేది నిపుణుల కమిటీ చర్చిస్తుందని ఆయన తెలిపారు.

## మున్నూరుకాపు నూతన కార్యవర్గం ఎన్నిక

**టీ మీడియా, జూన్ 1, ముదిగొండ :**



ముదిగొండ మండలంలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది అనంతరం కాపు సంఘ సభ్యులు మండల అధ్యక్షుడిగా చెరుకూరి ఉపేందర్,ఉపాధ్యక్షులు సాదినేని సత్య నారాయణ, యలమందల సాయి,కార్యదర్శిగా గొట్టెముక్కల ఉపేందర్, జాయింట్ సెక్రటరీ రాయపాటి సతీష్, ట్రెజరరీ వెంపటి రమేష్ ఎన్నికయ్యారు. ఈసీ మహిళలు వెంపటి లక్ష్మి, వంకత్తుల ఉమ, గొట్టె ముక్కల పద్మ, సలహాదారులు పసుపులేటి వెంకటేశ్వర్లు, వెంపటి నాగేశ్వరరావు, మిట్టపల్లి తిరుమలయ్య, వెంపటి ఆదినారాయణ, వెంపటి శ్రీనివాస్, గంట కర్ణాకర్, గొట్టముక్కల పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ...మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘ అభివృద్ధి కోసం తోడ్పడుతామని వాగ్దానం చేశారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని చెప్పారు.

## 76వ రోజుకు చేరిన మజ్జిగ పంపిణీ!

**కల్లూరు,జూన్,01,టి.మీడియా న్యూస్:-**



కల్లూరు పట్టణ ఆర్టీసీ బస్ స్టాండు ప్రాంగణంలో ప్రారంభించిన ఉచిత మజ్జిగ పంపిణీ ఆదివారంతో 76 వ రోజుకు చేరింది. సుబ్రమణ్య షష్టి సందర్భంగా పట్టణానికి చెందిన కేబుల్ రమణ,స్వరూపరాణి దంపతులు మజ్జిగ పంపిణీ కు ఆర్థిక సాయం చేశారు. భగభగ మండే ఎండలో వడదెబ్బ తగలకుండా ప్రయాణికులకు చల్లని మజ్జిగ పంపిణీ చేయడం శుభదాయకనని స్టేషన్ మేనేజర్ కిన్నెర ఆనంద్ అన్నారు. పలువురు ప్రయాణికులు పాల్గొన్నారు.


## ఇంటర్ విద్యార్థులకు అలర్ట్

- సోమవారం నుంచే కాలేజీలు ప్రారంభం

**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో:**
వేసవి సెలవుల ముగించుకుని రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలు సోమవారం నుంచి పునఃప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. వాటికి మొత్తంగా 6,008 అధ్యాపక పోస్టులు మంజూరయ్యాయి. అందులో 5,234 మందే శాశ్వత ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకులు. అంటే ఇంకా 774 అధ్యాపక ఖాళీలున్నట్లు వెల్లడవుతోంది. 20 వేల మంది దూరం : అయితే 460 మంది కాంట్రాక్టు లెక్చరర్స్?, ఇద్దరు మినిమం టైమ్ స్కేల్‌లో పనిచేస్తున్నారు. గత విద్యాసంవత్సరం(2024-25)లో 1654 మంది గెస్ట్? లెక్చరర్స్?గా పనిచేశారు. ఈసారి 618 మందిని మాత్రమే తిరిగి తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో 350 మందిని ఒకేషనల్ కోర్సుల కోసం అవసరమని ఇంటర్? బోర్డు నిర్ణయానికి వచ్చింది. ఏటా ప్రభుత్వ కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్‌లో 85 వేల మంది విద్యార్థులు చేరుతున్నా చివరకు 65వేల మంది మాత్రమే మిగులుతున్నారు. ఇంకా 20 వేల మంది చదువుకు దూరమవుతున్నట్లు ఈ గణాంకాల ప్రకారం అర్థమవుతోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- 5న సిట్ విచారణకు ప్రభాకర్‌రావు



**టిమీడియా, జూన్1, హైదరాబాద్ బ్యూరో :**
ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ప్రధాన నిందితుడు ఎస్?ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్?రావును దేశానికి రప్పించడానికి దర్యాప్తు బృందం చేస్తున్న ప్రయత్నాలు విజయవంతం కాబోతుంది. ఆయనపై ఫోన్? ట్యాపింగ్? వ్యవహారంలో కేసు నమోదైన తర్వాత అమెరికాలో తలదాచుకుంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలతో ప్రభాకర్?రావు విచారణకు హాజరుకావడానికి సిద్ధమయ్యారు. దాదాపు 14 నెలలుగా అమెరికాలో ఉన్న ప్రభాకర్?రావు, ఈనెల 5వ తేదీన విచారణకు హాజరవుతానని దర్యాప్తు బృందం సిట్?కు తెలియజేసినట్లు సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో పూర్తిగా సహకరిస్తానని, ఎటువంటి సమాచారమైనా వెల్లడిస్తానని సుప్రీంకోర్టుకు ఆయన అండర్ టేకింగ్ లెటర్ రాసినట్లు తెలుస్తోంది. దీంతో వన్ టైం ఎంట్రీ పాస్‌పోర్ట్ అందిన మూడు రోజుల్లోపు దేశానికి రావాలని సుప్రీంకోర్టు ఆయననుఆదేశించిందిప్రభాకర్ రావు ను విచారణ చేస్తే ఈ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తాయని దర్యాప్తు బృందం భావిస్తుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే నలుగురిని అరెస్టులు చేసిన సంగతి తెలిసిందే. విచారణలు జరుగుతున్నప్పటికీ, ప్రభాకర్ రావు పాత్ర అత్యంత కీలకమైనదని దర్యాప్తు బృందం అనుమానం వ్యక్తం చేసింది. ప్రభాకర్?రావును విచారిస్తే ఇంకా ఎవరెవరి పేర్లు వెలుగులోకిస్తాయోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.